# ఇలపావులూరి మురళీమోహనరావు

# 'పోలీసులు పట్టేరు'

ఈ మధ్య సౌభాగ్యపురం కాలనీలో దొంగతనాలు బాగా ఎక్కువయ్యాయి. అర్ధరాత్రిళ్ళు మాత్రమే కాదు. పట్టపగళ్ళు కూడా దొంగలు జొరబడి అందిన వరకు దోచుకుని పోతున్నారు. పేరుకు ఒక రిద్దరు పోలీసులు రాత్రులందు గస్తీలు తిరుగుతున్నారు. అయినా దొంగతనాలు ఆగటం లేదు.

కాలనీ వాసులంతా గుడివద్దనున్న వేదిక వద్ద సమావేశమయ్యారు. దొంగతనాలను నిరోధించడం ఎలా? అన్నది టాపిక్.

కాలనీ అధ్యక్షుడు జంబులింగం, సెక్రెటరీ సోమరాజు వేదిక మీద ఆసీనులయ్యారు. ఓ ఐదారు వందలమంది జనం క్రింద కూర్చున్నారు.

వెంకట్రావు, మందరి ముందు వరుసలో కూర్చున్నారు.

సాయంత్రం ఏడు గంటలు.

జంబులింగం గొంతు సవరించుకున్నాడు.

"నా ప్రియమైన కాలనీ వాసులారా! మీ కందరికీ తెలిసిన విషయమే. ఈ మధ్య మన కాలనీలో దొంగతనాలు మరీ ఎక్కువయ్యాయి. రోజూ ఎవరో ఒకరి ఇంట్లో దొంగలు పడి అందిన వరకు దోచుకుని పోతున్నారు. ఒకప్పుడు దొంగలు డబ్బు, బంగారం లాంటివి మాత్రమే ఇంట్లో ఎవరికీ తెలియకుండా దోచుకునేవారు. కానీ ఈనాడు పరిస్థితి మారింది. ఇంట్లో అందరినీ నిద్రలేపి చావగొట్టి మరీ దోచుకుంటున్నారు. అంతేకాదు. మరికొంత మంది పగటి పూట గోడలు దూకి దొడ్లో పడిఉన్న వెంబూ తపేళాలు కూడా తీసుకువెళ్తున్నారు" అన్నాడు.

"అయితే కాలనీ అధ్యక్షుడిగా మీరు ఏం చేస్తున్నారు? పోలీస్ కంప్లెయింట్ ఇచ్చి ఫాలో అప్ యాక్షన్ తీసుకోవాలి గదా?" జంబులింగం మీద కాస్త గుర్రుగా ఉండే గుర్నాథం అన్నాడు.

"పోలీస్ వారికి రిప్రజెంటేషన్ ఇచ్చాం. ఇద్దరు పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. కానీ ప్రయోజనం కనిపించడం లేదు. మన కాలనీలో ఇరవై రోడ్లున్నాయి. పోలీసులు ఒకటో నెంబర్ రోడ్డులో గస్తీ తిరుగుతుంటే ఇరవయ్యో నెంబర్ రోడ్డులో దొంగతనాలు జరుగుతున్నాయి. పోలీసులు అక్కడినుండి ఇక్కడకు వచ్చేసరికి



దొంగలు పని ముగించుకుని వెళ్ళిపోతున్నారు.'' అన్నాడు జంబులింగం.

''అయితే ఇప్పుడు ఏం చేద్దామంటారు?'' అడిగాడు వెంకట్రావు.

''ఇకనుంచీ మన రక్షణ మనమే చూసుకోవాలి. అందుకోసం రాత్రిపూట మనం జట్లుగా ఏర్పడి రాత్రి పదకొండు గంటలనుంచీ తెల్లవారు జాము నాలుగు గంటల వరకూ కావలా తిరగాలి. ఎవరైనా అపరిచిత వ్యక్తి కనపడితే మనం పట్టుకుని చావగొట్టి పోలీసులకు అప్పగించాలి. మీకు తెలుసో తెలియదో దొంగను పట్టుకోవడంలో మనం దొంగను చంపినా మన మీద కేసుండదు. కనుక మనమంతా గస్తీలు తిరగాలని ప్రపోజ్ చేస్తున్నాను'' అన్నాడు జంబులింగం.

గురునాథం గుర్రుగా చూశాడు.

''మీకేం మీరు రిటైరై హాయిగా కాలు మీద కాలువేసుకుని కూర్చుంటున్నారు. మీరు రాత్రిపూట తిరిగినా పగలంతా హాయిగా పడుకుంటారు. మేమలాకాదే! పగలంతా ఆఫీస్ వస్తు, రాత్రికూడా తిరగడం మాకెలా కుదురుతుంది?'' సపోర్టుకోసం అటూ ఇటూ చూస్తూ అన్నాడు.

కొంతమంది అవునన్నారు. కొంతమంది కాదన్నారు. చివరకు మెజారిటీ జనం జంబులింగం వైపే మొగ్గారు. దాంతో అందరూ తలవంచక తప్పలేదు.

తుదకు అందరూ ఆమోదించిన తీర్మానం ప్రకారం ప్రతిరోడ్డులో ఒక వ్యక్తి జట్టులోకి రావాలి. ఇరవైమంది నాలుగు బృందాలుగా ఏర్పడి అన్ని బజార్లు తిరగాలి. అందరినీ సమీకరించి నాయకత్వం వహించడం రోజుకొక్క రోడ్డులోని సభ్యుని వంతు. మరుసటిరోజు రాత్రినుండీ గస్తీ తిరగటం మొదలు బెట్టాలి.

వెంకట్రావు ఇంటికి వెళ్ళిన తరువాత కాలనీలో అందరినీ బండబూతులు తిట్టసాగాడు.

''ఎందుకలా తిడతారు. ఇదంతా మన రక్షణకోసమే కదా'' అన్నది సుందరి.

''మనలను చూసి భయపడే దెవ్వడు? వాళ్ళు చేతుల్లో కత్తులూ కటార్లు ఉంటాయి. మనకు బ్లేడును చూస్తేనే నరాలు వణుకుతాయి. వెధవాలోచనలూ వీళ్ళూ.'' విసుగ్గా అన్నాడు వెంకట్రావు.

అదీనిజమే. దానికి తోడు నిద్ర దండగ. ఏం చేస్తాం. వెళ్ళకపోతే నిందలు పడాలి. రేపటికి వెళ్ళండి. వచ్చేవారం ఏదొక వంక పెట్టి తప్పించుకుందాం.'' ఓదార్చింది.

ఇంతలో ఎవరో వచ్చి తలుపు తట్ట

## 'నా భర్త నాకు సరిపోడు'



తనకన్నా చిన్నవాణ్ణి చేసుకున్న అమృతాసింగ్, సయిఫ్‌ఖాన్‌తో కలసి ఓ చిత్రంలో నటిస్తోంది. కానీ విశేషమేమిటంటే ఇద్దరూ జంటగా కాదు... సయిఫ్ కోసం ఫ్రెష్ అమ్మాయిని తనే చూస్తోంది. అమృతాసింగ్, నసీర్ సరసన నాయికగా నటిస్తూ నాది జాకీ, సంజయ్, అనిల్ వాళ్ళ జనరేషన్. సయిఫ్ పిల్లాడు కదా... నేనతనికి అక్కలా ఉంటాను తప్ప ప్రేయసిలా ప్రేక్షకులకి కనిపించను అంటోంది ప్రాంగ్గా...

వెంకట్రావు విసుక్కుంటూ తలుపుతీశాడు.


''వెంకట్రావుగారూ... మళ్ళీ దొంగతనం. ఇందాక మీటింగ్ జరుగుతున్నప్పుడు జంబులింగం గారింట్లో దొంగలు పడి చీపురు పుల్లతో సహా ఊడ్చుకుని వెళ్ళారు.'' రొప్పుతూ చెప్పాడు వచ్చిన వ్యక్తి.

వెంకట్రావు నోరు తెరిచాడు.

''చూశారా మనం గస్తీ తిరగ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని దీన్ని బట్టి తెలియడం లేదూ. జంబులింగం గారు మంచి సలహానే ఇచ్చారు. పాపం వెళ్ళి చూసిరండి'' అన్నది సుందరి.

''సరే నువ్వు జాగ్రత్త నేను వెళ్ళొస్తాను'' అని బయలు దేరాడు వెంకట్రావు.

రోడ్డు మీద అంతా కలకలంగా ఉంది. జనం గుంపులు గుంపులుగా జంబులింగం ఇంటివైపు పరుగులు తీస్తున్నారు.




అందుకు

''డాక్టర్! నేను ఐదో అంతస్థు నుండి పడినా ఎలా బ్రతికాను?'' ఆశ్చర్యంగా అడిగాడు భీమా.

''నీ క్రింద పడి ముగ్గురు చావబట్టి...'' కోపంగా చెప్పాడు డాక్టర్

సలీమ్ అహ్మద్, తుని

ఇంటిముందు జంబులింగం విషాదవదనంతో కూర్చున్నాడు. కుటుంబసభ్యులు లబో దిబో మంటున్నారు.

''ఏం జరిగింది? ఎలా జరిగింది? ఏమేం పోయాయి? అసలు దొంగలు ఎలా వచ్చారు! ఎటు నుంచి వచ్చారు? ఎటునుంచి వెళ్ళిపోయారు? ఎన్ని గంటలకు వచ్చారు?'' ప్రశ్నల వర్షం కురిపించ సాగారు.

''అప్పటికీ నేను మొత్తుకుంటూనే ఉన్నాను. నువ్వు ఇంట్లోనే ఛావక నాశనమ్ముండా అని. విని ఛస్తేగా అది'' భార్య ఆండాళు మీద రంకెలు వేశారు జంబులింగం.

''నా మీద ఎగురుతావేం? రిటైరై వచ్చావు కదా. ఇంట్లో పడి చావక నీకు బోడి మీటింగు లెందుకు? నువ్వు ఇంట్లో ఓ మూల చచ్చుంటే అసలు దొంగ వచ్చేవాడా?'' మొగుడి మీద గయ్‌మని లేచింది ఆండాళు.

అందరి ముందు భార్య అలా అరవడంతో తల కొట్టేసినట్లయింది జంబులింగానికి.

ఆ విషయంగమనించిన వెంకట్రావు ''ఇప్పుడు మీరు పోట్లాడుకుంటే లాభం ఏముంది? పోయినవి ఎలాగూ పోయాయి. ముందు మీరు పోలీస్ కంప్లైయింటివ్వండి'' అన్నాడు.

ఆండాళు మళ్ళీ గయ్ మంది.

''ఎందుకయ్యా మళ్ళీ అదొక దండగ. ఈ దొంగల బాధ చాలు. మళ్ళీ పోలీసు బాధకూడా ఎందుకు? మీ సంగతి మీరు చూసుకోండి. పొండి' ' అరిచింది.

ఆండాళు సంగతి తెలిసిన వారు మెల్లగా జారుకున్నారు.

మర్నాడు రాత్రి పదకొండు కాగానే వెంకట్రావు ఒక రూళ్ళకర్ర తీసుకుని గస్తీకి బయలు దేరాడు.

ఆరాత్రి అతనికి మూడవసైన్లో డ్యూటీ పడింది. వెంకట్రావు నారాయణ, వీరయ్య, వెంకన్నలతో కలిసి ఆ వీధిలో తిరుగుతున్నాడు.

అమావాస్య చీకటికి మేము అడ్డం ఎందుకు రావాలని వీధి దీపాలు కూడా వెలగటం లేదు.

సమయం రెండు గంటలు.

సడన్‌గా వెంకట్రావు మిగిలిన వాళ్ళను ఆగమని సైగ చేశాడు.

దూరాన... చీకట్లో... రెండు ఆకారాలు. మెల్లగా అడుగులో అడుగువేసుకుంటూ వస్తున్నాయి.

వాళ్ళను చూడగానే అందరిలో వణుకు ఆరంభమయింది. "ఈ వీధిలో మనం తప్ప మరెవరూ తిరగడానికి వీల్లేదు. వాళ్ళు ఖచ్చితంగా దొంగలే. బి అలర్ట్" మెల్లగా హెచ్చరించాడు వెంకట్రావు. ఆ ఆకారాలు దగ్గరవుతున్న కొద్దీ వాళ్ళ చేతుల్లో పొడవాటి ఆయుధాలుండటం గమనించారు అందరూ

మిత్రులు నలుగురూ మెల్లగా రోడ్డు పక్కకు పక్క సాగారు.

"రేయ్ ఆగండ్రా" అని అరిచాడు ఎదురుగా వస్తున్న వాళ్ళలో ఒకడు.

అంతే!

వెంకట్రావు అండ్ కోను ప్రాణాలు పైనే పోయాయి. పిక్కబలం చూపించారు.

కానీ ఆ ఆగంతకులిద్దరూ అంతలోనే వెంకట్రావు అండ్ కోను సమీపించి చేతి కర్రలతో బాదారు. గావుకేకలు పెడుతూ క్రింద పడ్డారు అందరూ. అయినా వారిద్దరూ ఆపకుండా ఎడా పెడా బాద సాగారు. నలుగురి ఎముకల్లో సున్నం లేకుండా కొట్టారు ఆగంతకులిద్దరూ.

"బాబూ... అయ్యా... కొట్టొద్దు... మా దగ్గరున్న వన్నీ ఇస్తాం. పోలీస్ కంప్లైయింట్ కూడా ఇవ్వం. వదిలెయ్యండి బాబూ" ఏడవ సాగారు నలుగురూ.

"గాడిద కొడకుల్లారా... దొంగలు దొరక్కమేం ఘస్తుంటే మాకే లంచం ఇచ్చి పారిపోదామనుకుంటున్నారా? పోలీసులంటే దొంగనాయాళ్ళనుకున్నార్రా దొంగ నాకొడుకుల్లారా" అని మళ్ళీ బాద సాగారు.

"వామ్మో... వామ్మో... కొట్టొద్దు సార్... మీరు పోలీసులా? దొంగలనుకున్నాం సార్. మేము దొంగలం కాదు. కాలనీ వాళ్ళమే. అబ్బో... కొట్టొద్దుసార్..." కేకలు పెట్టారు నలుగురూ.

నలుగురి ముఖాలమీద టార్చిలైట్ వేసి చూశారు పోలీసులు. "మీరు కాలనీ వాళ్ళైనట్రా బాడ్‌ఖోవుల్లారా... ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడంటారు. కాలనీలో ఉంటూ మీ కాలనీలోనే దొంగతనాలు చేస్తున్నారా? అందుకే దొంగలు దొరకడం లేదు" అని బూటుకాళ్ళతో తన్నడం ఆరంభించారు.

వీళ్ళ ఆర్తనాదాలు విని అన్నిరోడ్లమీద గస్తీ తిరుగుతున్న వాళ్ళు పరుగెత్తుకుంటూ వచ్చారు.

అందరిని చూసి పోలీసులు బాదుడు ఆపారు.

"సార్...సార్... వాళ్ళు మా కాలనీ వాళ్ళు. దొంగతనాలను అరికట్టాలని ఇలా గస్తీ తిరుగుతున్నాం" అన్నాడు జంబులింగం.

"షటప్. రాత్రుళ్ళు తిరగడానికి మీకెవ్వడ్రా అధికారం ఇచ్చింది? రాత్రిపూట రోడ్లమీద తిరగాల్సింది దొంగలు లేదా పోలీసులు. అసలు ఈ ముఠా లీడర్‌వు నువ్వేలాగున్నావు పదరా స్టేషన్కు దొంగ బేవకూఫ్" జంబులింగం మెడకాయ పట్టుకుని అరిచాడొక పోలీసు.

ఆ వరసచూసి వచ్చిన వాళ్ళలో చాలా మంది మెల్లగా తప్పుకోసాగారు. జంబులింగం, గుర్నాథం మాత్రమే మిగిలారు.

జనం అందరూ వెళ్ళి పోవడంతో గుర్నాథానికి గుండె గుభేలు మంది. ఒక పక్క వెంకట్రావు, నారాయణ, వీరయ్య, వెంకన్న బాధతో మూలుగుతున్నారు.

"సార్... సార్... ఏదో తెలియక అలా చేశాం ... పొరపాటైంది. వదిలెయ్యండి..." బతిమలాడ సాగారు జంబులింగం గుర్నాథం.

"దొరికిన ప్రతి దొంగ నాయాలూ ఇలాగే మాట్లాడతాడు. లాకప్‌లో పడేసి మక్కెలిరగదంతే అప్పుడు నిజం కక్కుతారు" హూంకరించాడొక పోలీసు.

"ఒక్క నిముషం సార్..." అని జంబులింగం, గుర్నాథం వెంకట్రావు గుసగుసలాడుకున్నారు.

"సార్... ఈ వాచీలు తీసుకుని మమ్మల్ని వదిలెయ్యండి. మీ పాదాలకు మొక్కుతాం. స్టేషన్‌కు తీసుకెళ్ళి మా పరువు తియ్యద్దు" అన్నాడు జంబులింగం.

పోలీసులిద్దరూ గుస గుసలాడుకున్నారు.

"వేళ్ళకు ఉంగరాలు లేవట్రా తొత్తుల్లారా... మిమ్మల్ని కాల్చి పడేసినా కేసుండదు" అరిచారు.

ఏడుపు ముఖాలతో ఉంగరాలు తీసి సమర్పించుకున్నారు. అందరూ.

"జేబులో ఏ మున్నాయిరా దొంగనా కొడుకుల్లారా?" భయంకరంగా అరిచాడొక పోలీసు.

ఆ తిట్టుకు కడుపులో దేవినట్లయింది అందరికీ. మరో క్షణమాగితే పేగులు నోట్లోనుంచి బయటికొస్తాయేమోనని వెంటనే జేబులు ఖాళీ చేసి ఇచ్చారు.

"ఇక ఇళ్ళకు పొండి. మొదటి సారి గదా అని దయతలచి వదిలి పెడుతున్నాం. మరోసారి రాత్రిపూట రోడ్లమీద కనిపించారో మీ చర్మం మీ చేతుల్లోనే వలిపిస్తాం" అరిచాడు పోలీసు.

"బతుకు జీవుడా" అని అందరూ శక్తి కొద్దీ నడవసాగారు. చావుతప్పికన్ను లొట్టపోయిన వెంకట్రావు, అతని మిత్రులు మూలుగుతూ నడవసాగారు.

"ఏమో అనుకున్నాను కానీ జంబులింగం గారిది గట్టి బుర్రే. మొత్తానికి మన కాలనీలో ఈ రాత్రి దొంగలు పడకుండా నిరోధించారు" వ్యంగ్యంగా అన్నాడు గురునాథం.

"దొంగలు పడకపోతేనేం! పోలీసులు పడ్డారుగా" ఉక్రోషంతో అరిచాడు వెంకట్రావు. ●



బార్‌లో వార్'

ఇటీవల ఆదిత్యా పంచోలీ అలోహా బార్ కెళ్ళినప్పుడు దాన్లో ఒకడు ఆదిత్యని చూసి "వంకీ వంకీ' అని పిలిచాడట. తను అతని దగ్గరకెళ్ళి నేను 'వంకీ పాండే'ని కాదు. ఆదిత్యని అనగానే నువ్వు వంకీవి కాకపోతే పంకీ (ఎందుకూ పనికిరాని చెత్త పదార్థం) వయ్యుంటావ్' అనగానే ఆదిత్యకి తిక్కరేగి గుప్పెట బిగించి ఒక్కదెబ్బ కొట్టాడట.

మరుసటి ఉదయం ఆ కుర్రాడు ఆదిత్య ఇంటికొచ్చి 'సారీ' చెప్పాడట.

ఇప్పుడు వాళ్ళిద్దరూ ఫ్రెండ్సు కూడా అయ్యారట.

ఏమిటో!?